05ATP04_05ATP04.qxd 04-02-2025 PM 10:53 Page 1



## విదేశీ బీమా కంపెనీలు దేశ భద్రతకు ముప్పు

**- బీమా రంగంలో ఎఫ్‌డిఐ పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి**

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



మాట్లాడుతున్న ప్రధాన కార్యదర్శి రాము

విదేశీ కంపెనీలు దేశ భద్రతకు, ప్రజల సమాచార గోప్యతకు ముప్పు అని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం తాడిపత్రి బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి రాము అన్నారు. దేశవ్యాప్త పిలుపు మేరకు బ్రాంచ్ అధ్యక్షులు సురేష్ ఆధ్వర్యంలో స్థానిక బ్రాంచ్ కార్యాలయం ఎదుట జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలో కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ప్రకటించిన మేరకు బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని 74 శాతం నుండి 100 శాతానికి పెంచడం తగదన్నారు. ఎల్ఐసి ఏజెంట్లతో, పెన్షనర్లతో కలిసి నిర్వహించిన నిరసన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజుల క్రితం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విదేశీ ఇన్సూరెన్స్ కంపెనీలు నేరుగా ఆహ్వానించడంతో బీమా రంగానికి పాలసీదారులకు మేలు చేయదని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు బీమా రక్షణను విస్తరింప చేసి పాలసీదారులకు సకాలంలో చెల్లింపులు చేస్తూ దేశాభివృద్ధికి నిధులను అందిస్తున్న ఎల్ఐసి స్వయం ప్రతిపత్తి ఇవ్వాల్సి వుండగా కేంద్రంనఅందుకు భిన్నంగా వ్యవహరిస్తోందన్నారు. పార్లమెంట్‌లో ఎఫ్‌డిఐను పెంచుతూ బీమా చట్టం సవరణ బిల్లు తీసుకొస్తే సమ్మెకైనా వెనుకాడబోమని హెచ్చరించారు. అలాగే పాలసీ ప్రీమియంల మీద కేంద్ర ప్రభుత్వం విధించిన జిఎస్‌టిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఉద్యోగులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామాలయం వార్షికోత్సవ వేడుకలు

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



రామాలయంలో పూజలు నిర్వహించిన దృశ్యం

పట్టణంలోని సుంకులమ్మ పాలెం దళితవాడలో వెలసిన శ్రీసీతారామాలయం వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా వినాయకునికి అభిషేకాలు నిర్వహించి అనంతరం వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అలాగే శ్రీసీతా రాముల వారికి అభిషేకాలు నిర్వహించి నూతన వస్త్రాలంకరణతో పాటు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామిని దర్శించుకుని పూజలు గావించారు. హాజరైన వారికి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయస్వామి, రంగప్ప, ఓలమ్మ, కమటీ సభ్యులు, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## శివాలయంలో రథసప్తమి వేడుకలు

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గ రామలింగేశ్వరస్వామి, పట్టణంలోని శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయాల్లో రథసప్తమి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగం శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు శంకరయ్య శర్మ, గిరిశర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని బిల్వపత్రాలతో పాటు వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పరిశె చంద్రశేఖర్, చందు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటినీ ఆశ వర్కర్లు సందర్శించాలి



**ఆశ డే సమావేశం లో మాట్లాడుతున్న జిల్లా అధికారులు బాబా ఫక్రుద్దీన్**

నల్లచెరువు ఫిబ్రవరి 4. ప్రభాతవార్త

నల్లచెరువు మండల గ్రామాలలో ఆశా కార్యకర్తలు ఇంటింటిని తప్పనిసరిగా సందర్శించి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవాలని జిల్లా డెమో అధికారి బాబా ఫక్రుద్దీన్ తెలిపారు. మంగళవారం సిహెచ్ఓ రాసిన చంద్రారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆషాడే సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆశా కార్యకర్తలు ఇంటింటి సర్వేలు చేసి ఎన్సిడి, లెప్రసీ సర్వేలో ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించాలన్నారు. ఈనెల 10న జరగబోయే నులి పురుగుల మాత్రల పంపిణీ కార్యక్రమం అంగన్వాడి కేంద్రాలు ప్రాథమిక పాఠశాలలు ఉన్నత పాఠశాలలో ప్రతి ఒక్క పాఠశాలల్లో విద్యార్థులకు అందించాలని కోరారు. అనంతరం గుండెపోటుతో మరణించిన ఆశా కార్యకర్త ఉమాదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైద్యాధికారిని డాక్టర్ కల్పనా రెడ్డి సిహెచ్ఓ రామచంద్ర రెడ్డి సూపర్వైజర్ల సుధాకర్ రెడ్డమ్మ ఫార్మసిస్ట్ చిన్నయ్య శెట్టి సచివాలయ ఏఎన్ఎంలు ఎంఎల్ హెచ్పీలు ఆశా కార్యకర్తలు తదితర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ ఉన్న ఫీజులు విడుదల చేయాలి

తనకల్లు, ఫిబ్రవరి 04 ప్రభాతవార్త:

రాష్ట్రంలో పెండింగ్ ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటి సభ్యులు తనకల్లు మండలం మార్పులువాండ్లపల్లి చెందిన గంగులయ్య, రాంప్రసాద్ నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న రూ.3,900కోట్లు బకాయిలను విడుదల చేసి చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు ఫీజులు చెల్లించలేక ఎన్నో ఇబ్బంది పడుతూ ఎప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఫీజులు భారం తగ్గించి పేద విద్యార్థులకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో మోనిటరింగ్ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతూన్న ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటి సభ్యులు.

## ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో గోడపత్రికలు విడుదల



గోడపత్రికలు విడుదల చేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

యాడికి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

ఫిబ్రవరి 7న తలపెట్టిన హలో మాదిగ ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఎంపి పుల్లయ్య ఆధ్వర్యంలో గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందకృష్ణమాదిగ ఏబిసిడి వర్గీకరణ కోసం 1994 నుండి అలుపెరుగని పోరాటం చేయడంతో 2024 ఆగస్టు 1వతేదీన అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 7 గురితో కూడిన జస్టిస్ చంద్రచూడ్ ఏబిసిడి వర్గీకరణకు అనుకూలమైన తీర్పు ఇచ్చిందన్నారు. అమలు పరిచే విధానంలో కాలయాపన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఏబిసిడి వర్గీకరణ అమలు చేయాలని ఫిబ్రవరి 7వతేదీన హైదరాబాద్‌లో వేల గొంతుల లక్షల డప్పులతో మహా ప్రదర్శనకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున మాదిగలు తరలించి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాడికి మండల అధ్యక్షులు జి.నరసింహులు, ఉపాధ్యక్షులు సూర్యుడు, నాయకులు జి.కుళ్లాయప్ప, రామాంజనేయులు, కోనఉప్పలపాడు గాంధీ, వేములపాడు బాలాజీ, పిన్నేపల్లి మారెన్న, రాజు, నగరూరు సూరి, బాలు, వెంకటరాముడు, ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తిప్పారెడ్డిపల్లిలో ఉచిత కంటి పరీక్షలు

యాడికి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని తిప్పారెడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో మంగళవారం తాడిపత్రి డివిజన్ జిపిఎంఓ మధుసూదన్‌రాజు జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా 43 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. శస్త్ర చికిత్స అవసరమైన 5 మందిని గుర్తించారు. ఆపరేషన్ చేయించుకున్న వారికి అవసరమైన మందులు ఉచితంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయరాముడు, వైద్య సిబ్బంది అనిల్, బాలాజీ, స్వర్ణలత, అంగన్‌వాడి కార్యకర్త రాజ్యలక్ష్మి, ఆయా జైనూబీ, ఆశా కార్యకర్త పద్మావతి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శిని కలిసిన చిరంజీవియాదవ్



రామకృష్ణను కలిసిన చిరంజీవియాదవ్

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

హంద్రీనీవా కాలువ వెడల్పు చేయాలని ధర్నా కార్యక్రమానికి వచ్చిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణను మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సిపిఐ పార్టీ తాడిపత్రి పట్టణ కార్యదర్శి చిరంజీవియాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. కలిసిన వారిలో జిల్లా కార్యదర్శి మల్లికార్జున, గుత్తి సిపిఐ కార్యదర్శి రాందాస్ వున్నారు.

## విద్యుత్ బిల్ రీడర్‌పై ఇంటి యజమానులు దాడి

**- నాల్గవ పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు**

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



దాడికి గురైన విద్యుత్ బిల్ రీడర్ ప్రశాంత్

అనంతపురం నగరంలో విద్యుత్‌శాఖలో నెలవారి విద్యుత్ బిల్లులు తీసేటటువంటి అవుట్‌సోర్సింగ్ బిల్ రీడర్‌పై ఒక ఇంటికి సంబంధించిన కుటుంబసభ్యులు దాడి చేయడం జరిగింది. దీనిని నిరసిస్తూ విద్యుత్ ఉద్యోగులు, బిల్ రీడర్లు నాల్గవ పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మంగళవారం ఇంటి కరెంట్ బిల్లులు ఇస్తున్న సమయంలో రాంనగర్‌లోని అలియా రెస్టారెంట్ వెనుక వైపు వున్న ఇంటికి బిల్లు ఇస్తున్న సందర్భంలో మిషన్‌లో పేపర్ రోల్ అయిపోడంతో పేపర్ రోల్ వేసుకుని వస్తానని ఇంటి యజమాని అయిన చలపతికి విద్యుత్ బిల్ రీడర్ ప్రశాంత్ చెప్పగా నా ఇంటి కరెంట్ బిల్లు కొట్ట కుండా ఎలా వెళతావంటూ దుర్భాషలాడడంతో పేపర్ రోల్ తీసుకుని వచ్చి బిల్లు కొడతానని చెప్పి కరెంట్ బిల్లు తీసి ఇవ్వగా కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చిందన్న ఉద్దేశ్యంతో ఇంటి యజమాని చలపతి కుమారుడు కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చింది నువ్వు కడతావా మీ నాన్న కడతాడా లేక ఇప్పుడున్న ప్రభుత్వం కడుతుందా అంటూ దుర్భాషలాడుతూ తనపై ఇంటి యజమాని చలపతి అతని భార్య, కుమారుడు విచక్షణరహితంగా దాడి చేశారన్నారు. దీనిపై నాల్గవ పట్టణ పోలీసుస్టేషన్‌లో డి3 సెక్షన్‌కు సంబంధించిన విద్యుత్ ఉద్యోగులు, బిల్ రీడర్లు ఫిర్యాదు చేయగా దాడి చేసిన ఇంటి యజమాని చలపతి అతని భార్య, కుమారుడు తిరిగి తన మీద వారి ఇంటిలోని డబ్బులు దొంగలించడానికి ప్రయత్నం చేశారని నాపైనే దొంగ కంప్లైంట్ ఇచ్చారని బాధితుడు వాపోయాడు. ఈ సందర్భంగా బాధితుడు ప్రశాంత్ మాట్లాడుతూ కాంపౌండ్‌లో వున్న మీటర్ బిల్లు తీసే నేను వారి ఇంటిలోని డబ్బులు ఎలా దొంగతనం చేస్తానని వాపోయాడు. నిరంతరం విద్యుత్ ఇవ్వడం కోసం కష్టపడుతున్న విద్యుత్ ఉద్యోగులపై దాడులు చేస్తే ఏ విధంగా విధులు నిర్వర్తించాలని విద్యుత్ ఉద్యోగులు వాపోతున్నారు.

## ప్రతి ఒక్కరూ పొగాకుకు దూరంగా ఉండాలి డాక్టర్ ఆనంద వర్దన్

నంబులపూలకుంట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



డాక్టర్ ఆనందవర్దన్

ప్రతి ఒక్కరూ పొగాకుకు దూరంగా ఉండాలని డాక్టర్ ఆనంద్ వర్దన్ మండల కేంద్రం వైద్య శాల డాక్టర్ ఆనంద్ వర్దన్ తన సిబ్బంది సమావేశంలో మాట్లాడుతూ.. క్యాన్సర్‌తో సంభవిస్తున్న మరణాలలో మూడింట రెండోవంతలకు పొగాకు మద్యం ఇన్‌ఫెక్షన్ వల్లే కారణమవుతున్నాయి. తొలి దశలో గుర్తించి సరైన చికిత్స ద్వారా వాటిని నయం చేసుకోవచ్చని తెలపడం జరిగింది. క్యాన్సర్‌కు మూల కారణం పొగాకు గుట్కాలు ఖైని, వాటిని నమలటం మూలంగా 33 శాతం క్యాన్సర్ తలెత్తుతున్నాయి కాబట్టి ఏ రూపంలోనూ పొగాకును తీసుకోకూడదని తెలపడం జరిగింది. అదే వవిధంగా మండల ప్రజలకు పొగాకు గుట్కా ఖైని వీటికి దూరంగా ఉండాలని వాటి మీద అవగాహన కల్పించాలని ఆరోగ్య సిబ్బంది వారికి తెలపడం జరిగింది.

## ఉబిచర్ల, గొర్లవాండ్లపల్లిలో పొలం పిలుస్తోంది



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో భారతి

నల్లచెరువు ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

నల్లచెరువు మండల పరిధిలోని గొర్లవాండ్లపల్లి, ఉబిచర్ల, గ్రామం నందు పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ఏవో భారతి మంగళవారం బ్యానర్లతో అవగాహన కార్యక్రమం. నిర్వహించారు ఈ సందర్భంగా వేరుశెనగ మొక్కజొన్న పంటలు పరిశీలించి పంట సాగు పద్ధతులు మొక్కజొన్న పంట లో కత్తెర పురుగు నివారణ చర్యలు పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏ.ఓ మాట్లాడుతూ ప్రతి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాలు నిర్వహిస్తామని రైతులు వేసిన పంటల పై అవగాహన కల్పిస్తూ,పంటలను ఆశించే ఆకులను కాండాన్ని తొలిచి పంటను నష్ట పరచే పురుగు కత్తెర పురుగుల నివారణకు రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు గ్రామ ప్రజలు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ కార్యకర్త మృతి



భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర

నల్లమాడ, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త

టిడిపి సీనియర్ కార్యకర్త ఘని అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మంగళవారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. నల్లమాడ మండలంలోని దొన్నికోట గ్రామంలో మృతి చెందిన ఘని భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు . తీవ్ర విషాదం లో ఉన్న వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి వారిని ఓదార్చారు. గని కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పారు.అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే తో పాటు స్థానిక టిడిపి నాయకులు కేశవరెడ్డి ,రమణ మండల కన్వీనర్ మైలే శంకర్ తదితరులు ఉన్నారు.

## కెజిబివి పాఠశాలను తనిఖీ చేసిన అధికారులు

ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 4, ప్రభాత్తవార్త



రికార్డులను తనిఖీ చేస్తున్న తహశిల్దార్, ఎంపీడీఓ

మండల కేంద్రములోని కెజిబివి పాఠశాలను ఉన్నతాధికారులు తహసిల్దార్ అనంతాచారి, ఎంపీడీవో రాబర్ట్ విల్సన్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. వంటశాలను, పాఠశాల పరిసరాలను, వాటర్ ట్యాంకులను తనిఖీ చేశారు. అనంతరం రికార్డులను, బోజన మెనూను పరిశీలించి విద్యార్థులను అందిస్తున్న ఆహారంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని యస్ఓ కు సూచించారు. పదవ తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించడానికి చేపట్టిన ప్రణాళికలను తెలుసుకొని, మరింత శ్రద్ధ వహించి గతం కన్నా మంచి ఫలితాలు తీసుకురావాలని తెలిపారు. విద్యార్థుల భోజన వసతి, విద్య, భద్రత పరమైన సమస్యలను తహసిల్దార్, ఎంపీడీవో, యస్ ఐ తెలపడానికి వారి నెంబర్లు కలిగిన నోటీస్ బోర్డు చేయాలన్నారు. సమస్యల పై తమకు పిర్యాదులు చేసే విద్యార్థుల పేర్లు గోప్యంగా ఉంచుతామని విద్యార్థులకు ఎంపీడీవో, తహసిల్దార్ తెలిపారు.

## అభివృద్ధి నిరోధకులు.. ప్రకాష్‌రెడ్డి సోదరులు

**- రోడ్డు లేక స్కూల్ పిల్లలు ఇబ్బంది పడుతున్నా పట్టించు కోలేదు**

**- చాపట్ల రోడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**



చాపట్ల రోడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే రాప్తాడు ఎమ్మెల్యే

రాప్తాడు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

నిర్మాణంలో ఉన్న రోడ్డు నిలిపివేసి చిన్న పిల్లలు, రైతులు ఇబ్బంది పడుతున్నా పట్టించుకోని నాయకులు తోపుదుర్తి సోదరులు అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మండలం మరూరు గ్రామ జాతీయ రహదారి నుంచి చాపట్ల వరకు నూతనంగా నిర్మించిన 2.80కిలోమీటర్ల తారు రోడ్డును ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రారంభించారు. గ్రామానికి వచ్చిన సునీతకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. పూలవర్షం కురిపిస్తూ ఆమెకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. గ్రామంలో గత కొన్ని ఏళ్లుగా రోడ్డు లేక స్కూల్‌కు వెళ్లే విద్యార్థులు, వ్యవసాయానికి వెళ్లే రైతులు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. 2018లో తాను మంత్రిగా ఉన్న సమయంలో 2.80 కిలోమీటర్ల తారు రోడ్డుతోపాటు నాలుగు కల్వర్టులు నిర్మించేందుకు 1కోటి60 లక్షలు మంజూరు చేశామన్నారు. 2019లో పని మొదలు పెట్టి.. మెటల్ రోడ్డు పూర్తి చేశామన్నారు. ఇక మిగిలిన పని చేసే సమయంలో వైసీపీ అధికారంలోకి రావడం, ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యే కావడం జరిగిందన్నారు. అయితే పెండింగ్‌లో ఉన్న పని పూర్తి చేయాల్సింది పోయి, రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకున్నారన్నారు. మళ్లీ ఇక్కడ విద్యార్థులు, రైతులకు ఇబ్బందులు మొదలయ్యాయన్నారు. ఎన్నికల ముందు తాము వచ్చినప్పుడు ఈ సమస్యనా దృష్టికి వచ్చిందన్నారు. అందుకే అధజకారంలోకి రాగానే నిధులు విడుదల చేయించి, మూడు నెలల్లోనే మొదలుపెట్టి పని పూర్తి చేశామన్నారు. ఈ రోజు గ్రామస్థుల ఆనందం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. 2019 ఎన్నికల్లో ప్రకాష్‌రెడ్డి గత ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెప్పారన్నారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న రోడ్డు త్వరలోనే పూర్తి చేస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

## పాఠశాల రాళ్లు, ఇనుప దూలాలు వేలం

ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

మండల కేంద్రంలో వికలాంగుల పాఠశాల నిర్మాణం కోసం పూర్వం నిర్మించిన పాఠశాలను పడగొట్టి అందులోని రాళ్లు రెండు ఇనుప దూలాలను బహిరంగ వేలం వేస్తున్నట్లు ఎంపీడిఓ రాబర్ట్ విల్సన్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్డీటి సంస్థ కొత్త భవనం నిర్మి ంచేందుకు ముందుకు వచ్చిందన్నారు. పాత పాఠశాలకు సంబంధించిన రాళ్లు, ఇనుప దూలాలు ద్వారా వచ్చిన డబ్బులను పాఠశాల నిర్మాణానికి వెచ్చిస్తున్నామన్నారు. కనుక ఆసక్తి ఉన్న వారు ఫిబ్రవరి 7న శుక్రవారం ఉదయం 10 గంటలకు పాత పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన కౌంటర్‌లో రూ 5వేలు దరావత్తు రుసుం చెల్లించి వేలం పాటలో పాల్గొని వికలాంగుల భవన నిర్మాణానికి సహకరించాలని ఎంపిడీఓ కోరారు.

## 7న జరిగే ర్యాలీని విజయవంతం చేయండి

**- గోడపత్రికల ఆవిష్కరణలో ఎమ్మెల్యే ఎంఎస్.రాజు**

కదిరి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



పోస్టర్లను విడుదల చేస్తున్న ఎంఎల్ఎ ఎంఎస్ రాజు

ఫిబ్రవరి 7న హైదరాబాద్ నగరంలోని ఎల్‌బి స్టేడియం సమీపంలో ఉన్న బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి అంబేద్కర్ పెద్ద విగ్రహం వరకు లక్షలాది డప్పుల ర్యాలీని విజయవంతం చేయాలని మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగేంద్రనాథ్, ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు పలక ఆంజినేయులు ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లక్షల డప్పులు వేల గొంతులు, మాదిగల సాంస్కృతిక డప్పుల దండోర భారీ ప్రదర్శన ర్యాలీని విజయవంతానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్, ఎమ్మార్పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



పూర్వ విద్యార్థుల కలయిక

కదిరి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 1973-74 సంవత్సరంలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల బృందం మంగళవారం స్థానిక దేవస్థానం వీధిలోని ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో ఆత్మీయ కలయిక గురువుల సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఆత్మీయ కలయిక గురువులకు సన్మానం అనే కార్యక్రమం ఉండబోదని, వారి మిత్ర బృందంలో ఆర్థికంగా వెనుకబడిన వారి పిల్లల చదువుకోసం సహాయ సహకారాలు అందించాలని అనుకున్నామన్నారు. సీనియర్ సిటిజన్స్‌కు, మహిళలకు ఉదయం, సాయంత్రం సమయంలో వాకింగ్ చేయు వారి సౌకర్యార్థం డిగ్రీ కళాశాల, ఉన్నత పాఠశాలలో, ఆర్ అండ్ బి బంగ్లా ఆవరణలో సిమెంట్ బెంచిల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. పట్టణానికి ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం షెడ్ల ఏర్పాటుతోపాటు వేసవి కాలం వస్తుందన్న చలివేంద్రాల ఏర్పాటు చేస్తున్నామన్నారు. తన మిత్ర బృందంలో అమ్మాయి ఉన్నత చదువుల కోసం రూ.30వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అత్తారు మహబూబ్ బాషా ఉపాధ్యక్షులు రామలింగయ్య, కార్యదర్శి ఎస్ఎండి బాషా, రజీవుల్లా, శ్రీనివాసులు, ఎల్.రెడ్డి, వీరనారాయణ, అల్లాబకాష్, చంద్రశేఖర్‌రెడ్డి, అజంతుల్లా ఖాన్, సూర్యనారాయణ, సలీమ్, నాగరాజు, నాగేంద్రలు పాల్గొన్నారు.

## శాప్‌చైర్మన్‌ను కలిసిన డ్యాన్స్ అకాడమి విద్యార్థులు




విద్యార్థులను అభినందిస్తున్న శాప్ చైర్మన్

కదిరి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

జాతీయ స్థాయి డ్యాన్స్ స్పోర్ట్స్‌లో మెరిసిన కదిరి విద్యార్థులు మంగళవారం ఉమ్మడి అనంతపురం జిల్లాకేంద్రంలోని క్రీడా జిల్లా ప్రాధికార సంస్థ ఇండోర్ స్టేడియంలో శాప్ చైర్మన్ రవినాయుడుని కదిరి మనోజ్ డ్యాన్స్ అకాడమి విద్యార్థులు కలిశారు. ఈ సందర్భంగా డ్యాన్స్‌ను డ్యాన్స్ స్పోర్ట్స్‌గా చేసి 2024లో ఒలంపిక్ గేమ్స్‌లో పొందుపర్చిన సంగతిని గుర్తు చేశారు. ఇటీవల పంజాబ్‌లోని దర్శన్ కారులో జరిగిన 15వ జాతీయ డ్యాన్స్ స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ 2025లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి 15 మంది పాల్గొని అందులో 8 మంది ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారని, శాప్ చైర్మన్ దృష్టికి డ్యాన్స్ మాస్టర్ మనోహర్ తీసుకెళ్లారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు శాప్ చైర్మన్ అభినందనలు తెలపడంతోపాటు డ్యాన్స్ స్పోర్ట్స్‌కు నిధులు కేటాయించడానికి కృషి చేస్తామన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




**ఆర్‌టిసి డిఎంకి వినతిపత్రం అందజేస్తున్న ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు**

కదిరి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

ఆర్టీసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎంప్లాయీస్ యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసి డిపో మేనేజర్ మైనుద్దీన్‌కి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు దివాకర్, హరికుమార్, శంకరప్పలు మాట్లాడుతూ.. ఎడిసి/కంట్రోలర్, సిప్టింగ్, కండక్టర్ల, డ్రైవర్ల షార్ట్ వెంటనే వేయాలని ఏడిసి, సిప్టింగ్ పిటిఓ ఆదేశాలిచ్చినప్పటికీ సిప్టింగ్ చేతకు సహకరించనప్పటికీ స్థానికంగా అధికారులు వాయిదా వేయడం సమంజసం కాదన్నారు. మహిళ రెస్ట్ రూమ్ ఉన్నప్పటికీ ప్రస్తుతం ఉపయోగంలో లేదని, మహిళ రెస్ట్ రూమ్‌ను వెంటనే అందుబాటులోకి తీసుకుని రావాలని డిమాండ్ చేశారు. డిఎం సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## ఎన్‌టిఆర్ విగ్రహం ఏర్పాటుకు స్థల పరిశీలన



విగ్రహం ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

అమడగూరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

అమడగూరులోని బస్టాండ్ కూడలి వద్ద వున్న ఖాళీ స్థలంలో ఎన్‌టిఆర్ విగ్రహం ఏర్పాటుకు స్థలాన్ని మంగళవారం అధికారులు పరిశీలించారు. ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆదేశాల మేరకు ఎన్‌టి రామారావు విగ్రహం ఏర్పాటుకు స్థానిక తహశీల్దార్ రామనాథ్‌రెడ్డి, పార్టీ కన్వీనర్ గోపాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, సర్పంచు షబ్బీర్ ఆధ్వర్యంలో స్థలాన్ని పరిశీలించారు. విగ్రహం ఏర్పాటుకు ఈనెల 6వతేదీన భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కన్వీనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అర్బన్ ఉపాధి కల్పన ఫైనాన్స్ డైరెక్టర్ కాలేనాయక్, రాజారెడ్డి, భాస్కర్‌రెడ్డి, చలమయ్య, నంజిరెడ్డి, జోనిగి శ్రీనివాస్‌రెడ్డి, బాలకృష్ణ, చంద్రశేఖర్, నరేష్, రామచంద్ర, సురేష్, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# రైతులు పశువుల పట్ల రాత్రి వేళలో జాగ్రత్త వహించండి

**అమరాపురం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**


ఎస్సై ఇషాక్ బాషా

మండల పరిధిలోని గ్రామాలలో ఉన్న రైతులు చలికాలంలో తమ పాడి పశువులు, ఆవులు, ఎనుములు,ఎద్దులు, గొర్రెలు, మేకలను రాత్రిసమయంలో జాగ్రత్తగా రక్షించుకోవాలని అమరాపురం ఎస్సై ఇషాక్‌బాషా పేర్కొన్నారు. వీలైతే తమ ఇంటి ఆవరణములో వాటిని కట్టి జాగ్రత్తగా కాపాడుకోవాలని తెలేయజేస్తూ, ఈ విషయం లో మీ గ్రామములో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తుల కదలికలు,అనుమానాస్పద వాహనాలు రాత్రి సమయంలో తిరిగిన యెడల వెంటనే అమరాపురం పోలీసు వారికి కానీ లేదా డయల్ 100 కు కానీ సమాచారం ఇచ్చి నేరస్తులను, దొంగలనుపట్టు కోవడానికి పోలీసులకు సహకరించగలరని ఆయనకోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రామాంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వినతి

**అమరాపురం జనవరి 4 ప్రభాతవార్త**


మండల వాల్మీకి సంఘం అధ్యక్షుడు హరీష్ కుమార్

రాష్ట్రంలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర వాల్మీకి సంఘం అధ్యక్షుడు బంగారు కృష్ణమూర్తి ఆదేశాల మేరకు ఈనెల 9వ తేదీన స్థానిక మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు వినతి పత్రాన్ని అందజేయనున్నట్లు అమలాపురం మండలం వాల్మీకి సంఘం హరీష్ కుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో పునరుద్ధరణ చేయాలని ప్రభుత్వాన్ని కోరనున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే లకు వినతిపత్రాల కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం అధ్యక్షుడు బంగారు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో చేపట్టినట్లు ఆయన తెలిపారు ఆయన ఆదేశాల మేరకు అమరాపురం మండల వాల్మీకి సమాజానికి చెందిన ప్రతి ఒక్కరూ ఈ నెల 9 వ తేదీన మడకశిర శాసనసభ్యుడు ఎంఎస్ రాజుకి వాల్మీకి లను ఎస్టి జాబితా లో చేర్పించే కొరకు వినతి పత్రం అందజేయడానికి మండల వాల్మీకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు

# అరుణాచల గిరి ప్రదక్షణకు ప్రత్యేక బస్సు

**ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

ఏపీఎస్ఆర్టీసీ వారు గ్రామీణ పట్టణ ప్రాంత వాసులు మాఘ శుద్ధ మి సందర్భంగా తమిళనాడు రాష్ట్రంలో తిరువణ్ణామలై లో వెలసి ఉన్న అరుణాచలేశ్వరుని గిరి ప్రదక్షిణ చేసుకోవడానికి ఏపీఎస్ఆర్టీసీ వారు అవకాశాన్ని కల్పిస్తోంది. ఈ అవకాశాన్ని భక్తుల సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ సత్యనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11వ తారీకు ఉదయం 6 గంటల కు ధర్మవరం నుంచి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరి 12 తారీఖున కాణిపాకం గోల్డెన్ టెంపుల్ మీదుగా అరుణాచల గిరి ప్రదక్షణ దర్శనార్థం ఉంటుందని ఆయన తెలిపారు. ఒక మనిషికి రాను ఫోన్ చార్జీ 1400 రూపాయలు మాత్రమేనని అరుణాచల గిరి ప్రదక్షిణ చేసుకుని భక్తాదులు ఆర్టీసీ బస్టాండ్ నందు రిజర్వేషన్ కౌంటర్ సదుపాయం కల్పించామని గిరి ప్రదక్షణకు వెళ్లే భక్తాదులు సీట్లు రిజర్వేషన్ చేసుకోవచ్చుని డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ 6303151302, 995922 5859, నెంబర్లు సంప్రదించవచ్చునని ఆయన తెలియజేశారు.

# ఎన్ ఎస్ గేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో,ఆశాడే కార్యక్రమం

**ఆకస్మికంగా సందర్శించిన జిల్లా క్షయ, కుష్టు వ్యాధి నివారణ అధికారి, డాక్టర్ తిప్పయ్య**

**చెన్నేకొత్తపల్లి, ఫిబ్రవరి, 04(ప్రభాతవార్త**


ఆశడే సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధికారి, డాక్టర్ తిప్పయ్య

మండల పరిధి లోని ఎన్.ఎస్.గేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశాడే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని సత్య సాయి జిల్లా కుష్టు, క్షయ నివారణ అధికారి డాక్టర్ తిప్పయ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మికంగా దానికి నిర్వహించారు, ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం,నందు రికార్డులను తనిఖీ చేశారు ముఖ్యంగా ఆశా డే సమావేశం నందు డాక్టర్ తిప్పయ్య, మాట్లాడుతూ, విదిదీ సర్వే,శితీలీరీ, జాతీయ నులిపురుగుల నివారణ కార్య క్రమం గురుంచి, రక్తహీనత గురుంచి అలాగే , క్షయ వ్యాధి రాకుండా తీసుకవలసిన జాగ్రత్తలు గురుంచి ఆరోగ్య సిబ్బంది కి ఆశా కార్యకర్తలుకు అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి రవినాయక్, సిహెచ్ఓ, గోవిందమ్మ, పీహెచ్ఎన్, పద్మావతి, హెల్త్ సూపర్వైజర్లు,వెంకటనారాయణ, రామలక్ష్మీ, హెల్త్ అసిస్టెంట్లు, వెంకటేష్, విష్ణు వర్ధన్, శ్రీనివాసులు, ఎం ఎల్ హెచ్ పి,లు సచివాలయం, ఏఎన్ఎం , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కక్షలు కార్పన్యాలతో రైతులను నష్టపరిస్తే కఠిన చర్యలు తప్పవు.

**సత్య సాయి జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ**


బాధిత రైతు మల్లన్నకు పదివేల రూపాయలు నగదు అందిస్తున్న టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ.

**తాడిమర్రి ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)**

రాజకీయ దురుద్దేశాలతో పచ్చని పల్లెల్లో చిచ్చుపెట్టి రైతులను నష్ట పరచే విధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని శ్రీ సత్య సాయి జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ హెచ్చరించారు. మంగళవారం మర్రిమేకల పల్లిలో పర్యటించిన ఆయన గుర్తు తెలియని వ్యక్తుల కారణంగా వ్యవసాయ పరికరాలను నష్టపోయిన రైతు బిజెపి యువ నాయకులు మల్లా గుండ్ల మల్లన్నను పరామర్శించి 10,వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయమే జీవనాధారంగా చేసుకుని జీవిస్తున్న రైతు మల్లన్నకు సంబంధించి స్పిన్కర్లు పైపులు గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం జరిగిందని ఇలాంటి పిరికి పంద చర్యలకు పాల్పడే వారిపై తగిన విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్క రైతుకు అన్యాయం జరిగినా సహించేది లేదని హెచ్చరించారు.యువ రైతుకు ప్రభుత్వం తరపున న్యాయం చేయాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ లను కోరారు. ప్రభుత్వం బాధిత రైతు మల్లన్నకు ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బెల్లం తిరుపాలు నారాయణస్వామి జింక ఈశ్వరయ్య బెడదూరి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగులకు ఊరట...!

**- పింఛన్ల పంపిణీ ఉదయం7 తర్వాతే పంపిణీ చేసేలా వెలుసుబాటు - మంత్రికి ధన్యవాదాలు తెలిపిన ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి**

**ధర్మవరం ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**


మంత్రికి ధన్యవాదాలు తెలుపుతున్న ఉద్యోగుల సంఘం నాయకులు

పింఛన్ల పంపిణీ తెల్లవారుజామున 5 గంటల నుండే ఇవ్వాలని ఉన్నతాధికారుల ఆదేశాలతో ఇబ్బంది పడుతున్న సచివాలయ ఉద్యోగుల సమస్యను మంత్రి సత్య కుమార్ యాదవ్ పరిష్కరించారు. తెల్లవారుజామునే పంపిణీ చేయాలన్న నిబంధనల కారణంగా సచివాలయ సిబ్బంది ప్రమాదాలకు గురవుతున్నారని, మహిళా ఉద్యోగులు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు వి బి భాస్కర్ రెడ్డి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రివర్యులు ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లగా ఇకపై పింఛన్ల పంపిణీ ఉదయం 7 గంటల తర్వాతే చేయాలని ప్రకటించినట్లు భాస్కర్ రెడ్డి తెలిపారు. తాము సమస్య చెప్పిన వెంటనే స్పందించి పరిష్కరించిన మంత్రి సత్య కుమార్ యాదవ్ కి సచివాలయ ఉద్యోగుల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# సాగునీరు ఇచ్చి మాటనిలబెట్టుకున్న మంత్రి సత్యకుమార్‌యాదవ్...!


నీటిని విడుదల చేస్తున్న మంత్రి వ్యక్తిగత కార్యదర్శి హరీష్

**ధర్మవరం ఫిబ్రవరి4, ప్రభాతవార్త**

ధర్మవరం నియోజకవర్గంలోని బత్తలపల్లి తాడిమర్రి మండలాల రైతులకు సాగునీటిని అందించాలని గత నాలుగు రోజుల క్రితం మంత్రి సత్య కుమార్ యాదవ్ బత్తలపల్లి మండలం లోని రాఘవపల్లి చెరువు, తాడిమర్రి మండలంలోని నార్సింపల్లి చెరువులకు తుంగభద్ర హెచ్ ఎల్ సి నుండి పీఏబీఆర్ కుడి కాలువ ద్వారా అదనపు నీరు విడుదల చేయాల్సిందిగా ఈఎన్సి, శ్రీ సత్య సాయి జిల్లా, అనంతపురం జిల్లా కలెక్టర్లతో మంత్రిగారు మాట్లాడిన ఫలితంగా, మంగళవారం ధర్మవరం బ్రాంచ్ కెనాల్లో 78.600 కిలోమీటర్ల వద్ద క్రాస్ రెగ్యులేటర్ గేట్లు తెరిచారు. 98.100 కిలోమీటర్ల వద్ద ఉన్న బత్తలపల్లి తూము నుండి బత్తలపల్లి చెరువు మరియు నార్సింపల్లి చెరువుకు నీటిని మంత్రి వ్యక్తిగత కార్యదర్శి హరీష్ బాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ ఈ చెరువులకు అదనంగా ఒక టీఎంసీ సాగునీరు విడుదల చేయనుండడంతో ఇన్నేళ్లుగా పంటలు ఎండిపోయి కష్టాలు పడుతున్న ఈ గ్రామాల రైతులకు సాగునీటి కష్టాలు తీరనున్నాయి. అలాగే ఈ నీటి విడుదల రైతులకు, పాడిపంటలకు ఎంతో మేలు చేసేందుకు తోడ్పడుతుందని, నీటి సంక్షోభాన్ని అధిగమించేందుకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం రైతుల సాగునీటి కష్టాలు చూసివెంటనే స్పందించిన మంత్రి సత్య కుమార్ యాదవ్ కు గ్రామాలరైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, మంత్రి కార్యాలయ సిబ్బంది,బిజెపి నాయకులు వీరనారప్ప, బిల్లు శ్రీనివాసులు, జూటూరు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఇంటర్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం

**5 నుంచి 20 వరకు ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలు**


ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల పై అధ్యాపకులకు ఓరియంటేషన్ శిక్షణ నిర్వహిస్తున్న దృశ్యం

**కొత్తచెరువు ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా ఇంటర్ విద్యార్థిని విద్యార్థులకు ఫిబ్రవరి 5 నుంచి 20వ తేదీ వరకు ఒకేషనల్ మరియు జనరల్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు డి ఐ ఈ ఓ రఘునాథ్ రెడ్డి తెలిపారు ఫిబ్రవరి 5 నుంచి ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు జరుగును న్నాయి, ఫిబ్రవరి 10వ తేదీ నుంచి 20 వ తేదీ వరకు జనరల్ మరియు ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించబడును ఈ ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం, 9 గంటల నుంచి 12 గంటల వరకు, ప్రథమ సంవత్సరం విద్యార్థులకు, అలాగే మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు జరుగును ఒకేషనల్ మరియు సైన్స్ అధ్యాపకులకు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమంను మంగళవారం శ్రీ సత్య సాయి జూనియర్ కళాశాలలో నిర్వహించారు ఈ సందర్భంగా పరీక్ష విధివిధానాలను ఇంట్రాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ ను ఉపయోగించి ప్రాక్టికల్ గా వివరించడం జరిగింది పరీక్షల కన్వీనర్ రఘునాథ్ రెడ్డి జిల్లా పరీక్షల స్పెషల్ ఆఫీసర్ చెన్నకేశవ ప్రసాదు జిల్లా పరీక్షల కమిటీ మెంబర్లు సురేష్ బాబు, రామరాజు శ్రీనివాస్ రెడ్డి సైన్స్ అధ్యాపకులకు కు పరీక్షలు నిర్వహణపై పలు సూచనలు సలహాలు ఇచ్చారు

# కల్లుమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో,ఆశాడే..!

**మడకశిర టౌన్ జనవరి 4 ప్రభాతవార్త,**


ఆశడే సమావేశంలో మాట్లాడుతున్న డివిజన్ వైద్యాధికారి డాక్టర్ మంజువాణి

మండల పరిధిలోని కల్లుమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా డే కార్యక్రమాన్ని నిర్వహించారు , ముఖ్యంగా ఆశా డే సమావేశంలో డివిజన్ వైద్యాధికారిణి డాక్టర్ మంజువాణి మాట్లాడుతూ ఎన్ సి డి, సర్వే ఆర్ బి ఎస్ కే, జాతీయ నులిపురుగుల నివారణ కార్య క్రమం గురుంచి, రక్తహీనత , క్షయ వ్యాధి రాకుండా తీసుకవలసిన జాగ్రత్తలు గురుంచి ఆరోగ్య సిబ్బంది కి ఆశా కార్యకర్తలకు అవగహన కల్పించారు. ఆశాకార్యకర్తలు వారివారి ఏరియా పరిధిలో ప్రభుత్వ ఆరోగ్య పథకాలు ఆరోగ్య సేవలు గురించి ఆరోగ్యశ్రీ, తదితర వాటి గురించి గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించాలని అదేవిధంగా ఆశా కార్యకర్తల పరిధిలో క్షయ రోగులు, కుష్టురోగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులున్నవారిని గుర్తించి ప్రైమరీ హెల్త్ సెంటర్ కి తీసుకొనిరావాలని గర్భిణీలు నెలవారి టీకాలు వేయించుకుంటున్నారా లేదా మందులు తీసుకుంటున్నారా అని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాధుర్య , డాక్టర్ సునీల్ ,ఎం ఎల్ హెచ్ పి,లు సచివాలయం, ఏఎన్ఎం , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సరస్వతమ్మ సర్వ సుఖాలు కలిగేటట్లు దీవించు తల్లి


సరస్వతి పూజకు ముఖ్య అతిథిగాహాజరైన జడ్పిటిసి

**అగళి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

అగళి ఆదర్శ పాఠశాలలో 10వ తరగతి, ఇంటర్మీడియెట్ చదువుతున్న విద్యార్థులు సరస్వతి పూజ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. సరస్వతి ఫోటోను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. సరస్వతి పూజ కార్యక్రమానికి జడ్పిటిసి ఉమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏడాది పొడవునా విద్యార్థులు కష్టపడి చదివారని, పరీక్షల్లో మంచి మార్కులు రావాలని విద్యార్థులను ఆశీర్వదించారు. సరస్వతమ్మ తల్లి విద్యార్థులకు సర్వ సుఖాలు కలిగేటట్లు, సరస్వతి మాత దీవించాలని జడ్పిటిసి అన్నారు. సరస్వతి మాత ఆశీర్వాదం ఉంటే పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులు సాధిస్తారని, భాగా ఉత్తీర్ణులు అవుతారని ఆ మాత ఆశీస్సులు విద్యార్థులపై ఉండాలని ఏడాది పొడవునా చదివిన చదువుకు సార్థకత రావాలంటే ఆ పరీక్షల్లో ఉ త్తీర్ణత సాధించాలి. ఉత్తీర్ణత సాధించడానికి విద్యార్థుల కష్టాలతోపాటు సరస్వతి తల్లి, గణపతి ఆశీర్వాదాలు మెండుగా ఉంటాయని జడ్పిటిసి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జాఫర్, అధ్యాపక బృందం, పిడి నారాయణ స్వామి, చంద్రబాబు, మంజునాథ్, నాయుడు, అధ్యాపక బృందం ఉన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తులు పాడి పశువుల దొంగలింపు

**కొత్తచెరువు ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**


దొంగలించిన పశువులు (పాత ఫోటో)

కొత్తచెరువు మండలం తలమర్ల గ్రామానికి చెందిన వి.రామిరెడ్డి కుమారుడు వి. ఫణీంద్ర రెడ్డి కి చెందిన ఒక జత పాడి పశువుల , ఒకదూడను గత కొన్నిసంవత్సరాలనుంచి గ్రామానికి సమీపంలో ఉన్న తనపొలందగ్గర పశువులకుకి షెడ్‌ను ఏర్పాటు చేసుకున్నారు ప్రతిరోజు అక్కడే పశువులను ఉండేవి అయితే సోమవారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు తనకున్న రెండు పాలిచ్చే ఆవులను , ఒక దూడ దొంగలించిన సంఘటన చోటుచేసుకుంది పాడి పశువుల తోనే తన జీవనాధారం చేసుకునేవారు దాదాపు 2 లక్షల 30 వేలు రూపాయలు నష్టం జరిగినట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

# రైతులు అప్రమత్తంగా ఉండాలి ఎస్ఐ రాజ్ కుళ్ళాయప్ప

**గుడిబండ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:**


ఎస్ఐ రాజ్ కుళ్ళాయప్ప

మండలంలోని రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రాజ్ కుళ్ళాయప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరుగుతున్న పశువుల చోరీ పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని రైతులను కోరారు. శీతాకాలంలో రైతులు తమ పెంపుడు జంతువులను తమ ఇంటి ఆవరణంలో జాగ్రత్తగా చూసుకోవాలని అనుమానాస్పద వ్యక్తులు గ్రామాలలో సంచరిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

# ముత్యాలమ్మ ఆలయంలో చోరీ

**రామగిరి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**


ముత్యాలమ్మ ఆలయంలో హుండీని పగలకొట్టిన దృశ్యం

మండలంలో ప్రసిద్దిచెందిన ముత్యాలమ్మ ఆలయంలో హుండీని పగలకొట్టి చోరీ జరిగింది. ఆలయ ఈఓ వెంకటేశులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం రాత్రి 10:30 గంటలు దాటగానే ఇరువురు గురు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఆలయంలో హుండీని పగలగొట్టి అందులో ఉన్న మొత్తాన్ని, వస్తువులను ఎత్తుకెళ్లారు. నవంబర్ 23న హుండీ లెక్కించగా దాదాపు రెండు నెలలకు పైగా హుండీ లెక్కించలేదు. దాదాపు రూ.1.50 లక్ష వరకు ఉండవచ్చని అధికారులు అంచనా వేశారు. మాస్క్ ముఖానికి ధరించి ఆలయంలోకి చొరబడినట్టు సిసి కెమెరాలో నమోదైందన్నారు. దీనిపై రామగిరి ఎస్ఐ సుధాకర్ యాదవ్ సంఘటనా స్థలానికి వెళ్లి అక్కడి సంఘటనలు పరిశీలించి కేసు నమోదు చేసుకున్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయానికి సహకరించండి

**గుత్తి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**


డిఇ మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని 220 కెవి పవర్ స్టేషన్, పట్టణ సబ్‌స్టేషన్లలో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం వుంటుందని డిఇ సాయిశరత్ తెలిపారు. ఈ నెల 3 నుండి 8వతేదీ వరకు మరమ్మతుల కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయానికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# ఘనంగా కొల్హాపురి జాతర వేడుకలు

**కరియమ్మ దేవతకు సైతం ఘనంగా వేడుకలు**

**- జాతరకు హాజరైన జడ్పిటిసి ఉమేష్**

**అగళి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**


మహాలక్ష్మికి హారతులు పట్టిన మహిళలు

మండల పరిధిలోని హనుమనపల్లి గ్రామంలో గత రెండు రోజులుగా కొల్హాపరి మహాలక్ష్మి జాతర వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. మొదటి రోజు మేళ తాళాలతో డప్పు వాయిద్యాలతో అందంగా అలంకరించిన మహాలక్ష్మిదేవతను రత్నగిరి గ్రామం నుంచి పిలుచుకు వచ్చారు. దేవిని వివిధ రకాల పూలతో విద్యుత్ దీపాలతో అలంకరించారు. వందలాది మంది మహిళలు కొల్హాపురి మహాలక్ష్మికి, కరియమ్మ దేవతకు హారతులు పట్టారు. ఈ దేవతలకు బియ్యం పిండితో తయారు చేసిన హారతులను పట్టారు. అభిషేకాలు, పూజలు అనంతరం మహిళలు దేవతల చుట్టూ మూడు ప్రదక్షిణలు చేసిన అనంతరం గన్నేరుతో అమర్చిన పూలను దేవిపై వేయడంతో అక్కడ కార్యక్రమం పూర్తి అయింది. అదే విధంగా గొల్లహట్టి గ్రామంలో కరియమ్మ దేవతను వివిధ రకాల పూలతో అలంకరించి పూజలు నిర్వహించారు. పురవీధులగుండా దేవతకు హారతులు ఎత్తుకెళ్లారు. జాతర కార్యక్రమానికి జడ్పిటిసి ఉమేష్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎస్ఐ వీరేష్, ఏఎస్ఐలు శ్రీరాములు, బషీర్, సిబ్బంది ఘనంగా బందోబస్తు నిర్వహించారు. ఈ కొల్హాపురి మహాలక్ష్మి వేడుకలకు అగళి నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాలనుంచి అధికసంఖ్యలో భక్తులుహాజరయ్యారు. హాజరైన వారికి విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ జాతర మహోత్సవానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. విందు భోజనం తినడానికి పోటీ పడ్డారు. హనుమనపల్లి, కోడిపల్లి రోడ్డు రద్దీగా మారింది. ఈ కార్యక్రమానికి సర్పంచు రంగయ్య, ఎంపిటిసి చంద్రప్ప, మాజీ ఎంపిటిసి చక్రప్ప, గోవిందప్ప, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కొల్హాపురి జాతరకు హాజరైన జడ్పిటిసి తదితరులు

# పశు గణన వివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేయండి

**-పశు సంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జి.పి.వెంకటస్వామి**

**ఉరవకొండ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న పశు సంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జి.పి.వెంకటస్వామి

21వ జాతీయ పశు గణన వివరాలను 21 ఎల్ఎస్‌సీ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని అంతకు ముందు 20వ పశు గణన వివరాలతో క్రాస్ చెక్ చేసుకోవాలని పశు సంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జి.పి.వెంకటస్వామి సూచించారు. పట్టణంలోని పశు సంవర్ధకశాఖ కార్యాలయంలో మంగళవారం పశుసంవర్ధకశాఖ ఉరవకొండ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్షా సమావేశానికి జేడీ హాజరయ్యారు. ఈ సందర్భంగా జేడీ జి.పి.వెంకటస్వామి పశు గణన తుది జాబితా సమర్పణ, కోళ్లకు టీకాలు, కాళ్ళు, నోటి టీకాలు, బ్రుసెల్లా టీకాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడీలు డాక్టర్ ఉమామహేశ్వర, టెక్నికల్ ఆఫీసర్ డాక్టర్ శర్మ, పశు వైద్యశాల ఏడీ డాక్టర్ పెద్దన్న, నోడల్ అధికారులు డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి...! ప్రాణాలు కాపాడుకోండి...!

**మహిళలు,విద్యార్థులతో ధర్మవరంలో అవగాహన ర్యాలీలో పాల్గొన్న జిల్లా ఎస్పీ.**

**ధర్మవరం,ఫిబ్రవరి4, ప్రభాతవార్త**

ప్రయాణాల్లో హెల్మెట్ ధరించకపోవడం వల్లే అధిక శాతం ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని సత్య సాయి జిల్లా ఎస్పీ వి రత్న పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా రోడ్ ట్రాన్స్పోర్ట్ అధికారులు, మహిళా పోలీసులు , పుర ప్రముఖులు , విద్యార్థినులు సంయుక్తంగా కలిసి పట్టణంలో పెద్ద ఎత్తున హెల్మెట్ అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ గారు ముఖ్యఅతిథిగా హాజరై హెల్మెట్ ఆవశ్యకతపై అవగాహన ర్యాలీని హెల్మెట్ ధరించి ర్యాలీలో పాల్గొన్నారు.ద్విచక్ర వాహరదారుల చిన్నపాటి నిర్లక్ష్యం నిండు ప్రాణాలను బలిగొంటుందని, ఎస్పీ పేర్కొన్నారు.ద్విచక్ర వాహనం నడుపుతూ రోడ్డు ఎక్కామంటే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిందేనన్నారు. ప్రధానంగా మహిళలకు ఈ అంశంపై అవగాహన కల్పించడానికి ప్రత్యేకంగా మహిళా హెల్మెట్ అవగాహన ర్యాలీని నిర్వహిస్తున్నామన్నారు. రోడ్డు ట్రాన్స్పోర్ట్ అధికారులు, మహిళా పోలీసులు , సంయుక్తంగా మహిళలు బాలికలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ఎస్పీ గారు ఈసందర్భంగా కోరారు. కోర్టు సూచనల మేరకు ప్రభుత్వం కూడా ఈ విషయంపై సీరియస్ గా ఉందన్నారు.అనంతరం జూనియర్ కళాశాల ఆవరణంలో హెల్మెట్ వాడకంపై, గంజాయి మత్తు పదార్థాల పై జిల్లా ఎస్పీ గారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో, ఆర్టీవో రాణి, డీఎస్పీ హేమంత్ కుమార్ , ట్రైనీ డిఎస్పి ఉదయ్ పావని, సిఐ లు రెడ్డప్ప నాగేంద్రప్రసాద్, ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఎస్సైలు, మహిళా పోలీసులు,మహిళలు,విద్యార్థినులు, హెల్మెట్‌ర్యాలీలో పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా లక్ష్మినరసింహస్వామి కళ్యాణోత్సవం

**- పెన్నహోబిళంలో వైభవంగా కొనసాగిన 'రధసప్తమి' వేడుకలు - భక్తిశ్రద్ధలతో సూర్య, గరుడ, హనుమంత, గోవాహనోత్సవాలు - కళ్యాణోత్సవానికి పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు**



శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం, కళ్యాణోత్సవాన్ని తిలకిస్తున్న భక్తులు

**ఉరవకొండ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీమద్ వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం స్వస్తిశ్రీ క్రోదినామ సంవత్సరం మాఘ శుద్ధ రథసప్తమి పర్వదినం సందర్భంగా మంగళవారం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామివారి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరుగగా

ఉదయం ఆలయ కార్యనిర్వహణ సాకే రమేష్‌బాబు ఆధ్వర్యంలో అర్చకులు శ్రీస్వామివారు, ఉద్భవలక్ష్మి అమ్మవారికి పంచామృతాభిషేకం, స్వామివారికి సహస్రనామార్చనలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత నృసింహ స్వామివార్ల ఉత్సవమూర్తులను మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ ఉత్సవ ఉభయదాతల సమక్షంలో సూర్యప్రభ, గరుడ, హనుమంత, గోవాహనోత్సవాలను సాంప్రదాయం ప్రకారం నిర్వహించారు. అనంతరం శోభాయమానంగా తీర్చిదిద్దిన కళ్యాణ కట్టలో శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవమూర్తులను కొలువుదీర్చి అర్చకుల వేద మంత్రోశ్చరణ మధ్య శాస్త్రోత్తంగా కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కాగా ఇంద్రావతి గ్రామానికి చెందిన డాక్టర్ శ్రీరాములు, సాయిలీల దంపతులు భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు దా ్వరకనాధాచార్యులు, బాలాజీ, గుండుస్వామి తదితరులు పాల్గొన్నారు.


లక్ష్మినరసింహస్వామి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

09ATP27_09ATP27.qxd 04-02-2025 PM 10:29 Page 1



# విదేశీ బీమా కంపెనీలు దేశ భద్రతకు ముప్పు

- విదేశీ బీమా కంపెనీలు ప్రజల సమాచారం గోప్యతకు ముప్పు-బీమా రంగంలో ఎఫ్డిఐ పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి - ఎల్ఐసి ఉద్యోగుల సంఘం



కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న ఎల్ఐసి ఉద్యోగులు

**రాయదుర్గం రూరల్, ఫిబ్రవరి 04 ప్రభాతవార్త:**

విదేశీ సంపెనీలు దేశ భద్రతకు, ప్రజల సమాచార గోప్యతకు ముప్పు అని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం రాయదుర్గం కార్యదర్శి బి.క్రిష్టి భూషన్ అన్నారు. దేశవ్యాప్త పిలుపుమేరకు అధ్యక్షుడు శేషగిరి ఆధ్వర్యంలో స్థానిక బ్రాంచి కార్యాలయం ఎదుట జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలో కేంద్ర బడ్జెట్లో ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ప్రకటించిన మేరకు బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిన 74శాతం నుంచి 100శాతానికి పెంచడం తగదరి అన్నారు. ఎల్ఐసి ఏజెంట్లతో పెన్షనర్లతో కలిసి నిర్వహించిన నిరసన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజులు క్రితం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విదేశీ ఇన్సూరెన్స్ కంపెనీలను నేరుగా ఆహ్వానించడంతో బీమారంగానికి, పాలసీదారులకు మేలు చేయదని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు బీమా రక్షణను విస్తరింపజేసి పాలసీదారులకు సకాలంలో చెల్లింపులు చేస్తూ దేశాభివృద్ధికి నిధులను అందిస్తున్న ఎల్ఐసి కి స్వయం ప్రతిపత్తి ఇవ్వాలినస ఉండగా, కేంద్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తుందని అన్నారు. పార్లమెంట్లో ఎఫ్డిఐని పెంచుతూ బీమా చట్ట సవరణ బిల్లు తీసుకువస్తే సమ్మెకైనా వెనుకాడ బోమని హెచ్చరించారు అలాగే పాలసీ ప్రీమియంల మీద కేంద్ర ప్రభుత్వం విధించిన జీఎస్టీని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఉద్యోగులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

# ఆదిశక్తి సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు చట్టాలపై ఉచిత న్యాయ సేవా సదస్సు



మహిళలకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**చెన్నేకొత్తపల్లి, ఫిబ్రవరి, 04(ప్రభాతవార్త**

టింబక్టు కలెక్టివ్ సంస్థ ఆర్థిక సహకారంతో, మహాశక్తి సమాఖ్య, ఆదిశక్తి సొసైటీ, ఆధ్వర్యంలో, మంగళవారం, చెన్నై కొత్తపల్లి మండల పరిధిలోని ప్యాదిండి గ్రామంలో ఉచిత న్యాయ సేవా సదస్సు నిర్వహించారు, ఈ న్యాయ సేవా సదస్సు, ఆదిశక్తి సొసైటీ అధ్యక్షురాలు, ఈ, అశ్వత్తమ్మ, ప్రధాన కార్యనిర్వాహణాధికారి ఈ. కవిత, ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ సందర్భంగా, తాగుడు, గ్రహింస, మహిళలపై అత్యాచారం, మహిళలు హింసకు గురి అవుతున్నారని, ఆదిశక్తి సొసైటీ సిబ్బంది గ్రామాలలో మహిళలకు ఒక నాటక రూపంలో ప్రదర్శించి, వీటిపై, అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళలకు ఏదైనా సమస్యలు వచ్చిన వెంటనే ఆదిశక్తి సొసైటీ సమస్త కు తెలియజేయాలని, వచ్చిన మహిళలకు పరిష్కార దేశ వైపు తీసుకు వెళ్తుందని తెలియజేశారు, అలాగే హింసకు గురవుతున్న మహిళలు మహిళా చట్టం ద్వారా ఏ విధంగా హింసను తగ్గించుకోవచ్చు అని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో, టింబక్టు కలెక్టివ్, సంస్థ నుండి పావని, గౌరీ, పాలక మండలి సభ్యులు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధిపై అవగాహన

**ప్రాథమిక ఆరోగ్య ఆరోగ్య కేంద్రంలో ఆశ వర్కర్ల పనితీరు పరిశీలన**



ఆశా కార్యకర్తల విధుల పట్ల అవగాహన కల్పిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని

**సత్య సాయి జిల్లా వైద్యము ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:**

క్యాన్సర్ వ్యాధిపై అవగాహన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పుట్టపర్తి నందు జరుగు ఆశా కార్యకర్తల సమావేశమును మంగళవారం శ్రీ సత్య సాయి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఫైరోజా బేగం పశీలించారు. ఆశా కార్యకర్తలు ప్రజలకు అందించు సేవలు మాత శిశు సంరక్షణ, వ్యాధి నిరోధక టీకాలు, అంటు వ్యాధులు మొదలగు కార్యక్రమము, విహెచ్ఎస్ఎన్సి సమావేశములందు వారి పాత్ర గురించి విచారించారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవము సందర్భముగా క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించి, క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా నివారణ సులభతరం అవుతుందని తెలిపారు. మంచి అలవాట్లు, ఆరోగ్య కరమైన ఆహారంతో క్యాన్సర్ మహమ్మారిని ఎదుర్కొనవచ్చునని, క్రమం తప్పని వైద్య పరీక్షలు, ధూమపానం, మత్తు పానీయాలకు దూరముగా ఉండి మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించి ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ ఇంటి వద్దనే వైద్య ఆరోగ్య సిబ్బంది వచ్చి పరీక్షలు చేస్తారు. ఈ అవకాశాన్ని ప్రజలు అందరు వినియోగించుకోవాలని కోరుచూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పుట్టపర్తి నందు జరుగు ల్యాబ్, కాన్పులు మరియు పేషంట్స్ నకు అందించు వైద్య సేవల గురించి విచారించారు. ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని కోరారు. ఈ కార్యక్రమములో వైద్యాధికారులు డాక్టర్ జ్యోత్స్న,డాక్టర్ మునీచంద్రిక,డాక్టర్ భవ్య సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, పీహెచ్ఎన్ లలితకుమారి సూపర్ వైజర్ వెంకట రమణ, చంద్రకళ, ఎమ్ ఎల్ హెచ్ పీ లు ఆరోగ్య కార్యాకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బూదగవి మారెమ్మ ఆలయంలో వైభవంగా రథ సప్తమి

**-కొనసాగిన అభిషేకాలు, అర్చనలు, అన్నదానం**



**ఉరవకొండ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

మండల పరిధిలోని బూదగవి గ్రామంలో వెలసిన మారెమ్మ ఆలయంలో స్వస్తిశ్రీ క్రోదినామ సంవత్సరం మాఘ రథసప్తమి మంగళవారం విశేష పూజలు కొనసాగాయి. ఉదయం అమ్మవారి మూలవిరాట్కు పంచామృతాభిషేకం, అరుణ పారాయణ, కుంకుమార్చన అనంతరం మధ్యాన్నం భక్తులకు అన్నదానం కొనసాగింది. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

విశేషాలంకరణలో శ్రీ మారెమ్మ తల్లి మూలవిరాట్ ←

# సూర్యనారాయణస్వామిను దర్శించుకున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్

-ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించిన నాయకులు



సూర్యనారాయణస్వామిను దర్శించుకొంటున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ తదితరులు

**ఉరవకొండ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బూదగవి గ్రామంలో వెలసిన సూర్యనారాయణస్వామి వారిని మంగళవారం రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ దర్శించుకున్నారు. పార్టీకు చెందిన ఇతర నాయకులతోపాటు ఆలయానికి వచ్చిన ఆయన ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించగా అర చకులు తీర్థ ప్రసాదాలను అదించగా ఆలయ కమిటీ ఆయన్ను సత్కరించింది. ఈ కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం నాయకులు వాల్మీకి సురేంద్ర, ధనుంజయ ఆచారి, రమేష్, దగ్గుపాటి సౌభాగ్య, సిద్ధప్ప, ఆంజనేయులు, వెంకటేష్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక సూర్య నమస్కారాలకు విశేష స్పందన

**-రథ సప్తమి సందర్బంగా ఆయుర్ ఆధ్వర్యంలో నిర్వహణ**

**ఉరవకొండ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



ఆయుర్ ఆధ్వర్యంలో జరిగిన సామూహిక సూర్య నమస్కారాలకు హాజరైన వారితో నమస్కారాలు చేయిస్తున్న తాటికొండ వెంకట్

పట్టణంలోని పోలీస్ మైదానంలో మంగళవారం ఆయుర్ ఆధ్వర్యంలో జరిగిన సామూహిక సూర్య నమస్కారాలు కార్యక్రమానికి విశేష స ్పందన కనిపించింది. రథసప్తమి పర్వదినాన్ని పురస ్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో యోగ సాధకులు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు. సందర్భంగా ఆయుర్ ప్రధాన కార్యదర్శి వెంకట్ గురుజీ మాట్లాడుతూ అందరితో సూర్య నమస్కారాలు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్య నమస్కారాలు చేయడంవల్ల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పొందవచ్చని, ఎముకల పటుత్వానికి విటమిన్-డీ ను పొందవచ్చని, రోగ నిరోధక శక్తిని పెంపొందించుకోవచ్చని, శరీరం ఎత్తుకు తగ్గ బరువు ఉండేలా చూసుకోవడంతోపాటు, ఊబకాయం, బీపీ, షుగర్ తదితర రోగాల నుండి ఉపశమనం పొందవచ్చన్నారు. సూర్య నమస్కారాల్లోని 12 ఆసనాలతోపాటు ప్రనాయణము జరగడం ద్వారా శరీరానికి, మనసుకు, ఉపిరితిత్తులకు చక్కని వ్యాయామం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుర్ అధ్యక్షులు సుధాకర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు పంపిణీ

**-దాతల సహకారంతో 230 మంది విద్యార్థులకు అందజేత**



విద్యార్థికు ప్రోత్సాహక బహుమతి అందిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా గతనెల 31వ తేదీన విద్యార్థులకు ముగ్గులు,



బహుమతులు అందుకున్న విద్యార్థులతో దాతలు

మట్టితో బొమ్మల తయారీ, గుడ్ హ్యాండ్ రైటింగ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఆయా పోటీల్లో ప్రతిభ కనబర్చిన 230 మంది విద్యార్థులకు దాతలు సప్తగిరి హోటల్ యజమాని నాగమల్లి మల్లికార్జున, రిటైర్డు పోస్టుమాస్టర్ శిరుమాళ్ళ క్రిష్ణమోహన్, రిటైర్డ్ బయాలజీ ఉపాధ్యాయులు హెచ్.ఎం.బాషా, ఉజ్వల ప్లైవుడ్ ఉమేష్, తిరంపురం శ్రీనివాసులు, తొగటవీర క్షత్రియ కళ్యాణ మండపం పెద్దకోట్ల రవి సహకారంతో ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యు.వీరన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు ఘన సన్మానం

**-సేవలను కొనియాడిన వైద్యాధికారి, సిబ్బంది**

**ఉరవకొండ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

మండల పరిధిలోని రాకెట్ల పీహెచ్సీలో మంగళవారం ఉద్యోగ విరమణ పొందిన కమ్యూనిటీ ఆర్గనైజర్ భగవాన్దాస్, ఆశ కార్యకర్త రత్నమ్మలను ఘనంగా సన్మానించారు. పీహెచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ పావని సిబ్బందితో కలిసి శాలువాలుకప్పి పూజలమాలలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్బంగా వైద్యాధికారిణి డాక్టర్ పావని మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన ఇరువురూ క్రమశిక్షణ, వృత్తిపట్ల నిబద్ధతతో విధులు నిర్వహించి అందరి మన్ననలు పొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ షఫీ, ఎంపీహెచ్ఎస్లు శేఖర్, స్వర్ణలత, ఏఎన్ఎంలు, ఎంఎల్హెచ్పీలు, స్టాఫ్ నర్సులు, ఎంపీహెచ్ఏలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



భగవాన్దాస్ దంపతులను సన్మానిస్తున్న వైద్యాధికారి, పీహెచ్సీ సిబ్బంది

# వీర జవాన్కు ఘన నివాళులు



వీరజవాన్కు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**లేపాక్షి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

మండలంలోని కోడిపల్లి గ్రామంలో దేశ సేవలో వీరమరణం పొందిన వీర జవాన్ చంద్రశేఖర్రెడ్డి విగ్రహం వద్ద మంగళవారం అతని మిత్రులు, కుటుంబసభ్యులు, పోలీసులు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. 15 సంవత్సరాల క్రితం ఝార్ఖండ్ రాష్ట్రంలో నక్సలైట్ల బాంబు పేలుళ్లకు చంద్రశేఖర్రెడ్డి వీరమరణం పొందారు. అతని స్వగ్రామమైన కోడిపల్లిలో మిత్రులు, కుటుంబసభ్యులు వీర జవాన్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రతి ఏడాది ఆయన వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా 15వ వర్ధంతిని పురస్కరించుకుని వీర జవాన్ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గంగాధర్, నాయకులు నాగరాజు, పోలీసులు వెంకటరాముడు, తదితరులు పాల్గొన్నారు.

# దర్గా ఆస్తులు స్వాధీనం చేసుకున్న వక్ఫ్ బోర్డ్ అధికారులు

**త్వరలో నూతన దర్గా కమిటీ ఏర్పాటు**



వివరాలు వెల్లడించిన వక్ఫ్ బోర్డ్ అధికారులు.

**కొత్తచెరువు, ఫిబ్రవరి 04 ప్రభాతవార్త.**

మండల కేంద్రమైన కొత్త చెరువులోని హజ్రత్ సయ్యద్ షా మస్తాన్ వలి దర్గా కమిటీ మేనేజర్ గా వ్యవహరిస్తున్న కే.అతావుర్ రెహామాన్ గత నెల జనవరి 17వ తేదీన రాజీనామా సమర్పించడంతో దర్గా ఆస్తులను మంగళవారం వక్ఫ్ బోర్డ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్బంగా విజయవాడ నుండి విచ్చేసిన వక్ఫ్ బోర్డ్ సూపరింటెండెంట్ ఇనాయతుల్లా ఆధ్వర్యంలో దర్గా ఆస్తులను పెద్దమనుషుల సమక్షంలో పంచనామా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలోనే నూతన దర్గా కమిటీని ప్రకటించడం జరుగుతుందని తెలియజేశారు.

# డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ సెంటర్



మాట్లాడుతున్న డివైఎఫ్ఐ నాయకులు

**గుంతకల్లు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 8 నుండి పట్టణంలోని శ్రీసాయి మహిళా డిగ్రీ కళాశాలలో కానిస్టేబుల్ మెయిన్స్, ఆర్ఆర్బి గ్రూప్-డికి సంబంధించిన ఉచిత కోచింగ్ సెంటర్ను ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం నాయకులు సురేంద్రబాబు తెలిపారు. సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సెంటర్ నిర్వహించన్నునట్లు తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 8897729429కు సంప్రదించాలని ఆయన కోరారు.

# వాహనాల తనిఖీ



వాహనదారునితో మాట్లాడుతున్న సిఐ ఏపి మస్తాన్

**గుంతకల్లు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

పట్టణంలోని సిపిఎం కార్యాలయం సర్కిల్ వద్ద టూటౌన్ సిఐ ఏపి మస్తాన్ ఆధ్వర్యంలో మంగళవారం వాహనాల తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వెళుతున్న పలు ద్విచక్రవాహనదారులను ఆపి జరిమానాలు విధించారు. మద్యం సేవించి వాహనాలను నడపరాదని, అలాగే త్రిబుల్ రైడింగ్తో పాటు పట్టణంలో అతివేగంగా వెళ్లరాదని సిఐ సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# గుత్తిలో బిఎస్పి ర్యాలీ



బిఎస్పి కార్యకర్తలు నిరసన చేస్తున్న దృశ్యం

**గుత్తి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

గుంటూరు జిల్లా పెదనందిపాడులో 64 సంవత్సరాల వృద్ధురాలిపై జరిగిన అత్యాచారం ఘటనపై బిఎస్పి పార్టీ ఆధ్వర్యంలో మిత్రపక్షాలతో కలిసి మంగళవారం నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా బిఎస్పి పార్టీ జిల్లా అధ్యక్షులు గద్దల నాగభూషణం, నియోజకవర్గం అధ్యక్షులు విజయ్ మాట్లాడుతూ అత్యాచార నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన పెంపొందించుకోవాలి

**గుత్తి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**




గేట్స్ కళాశాల ఎండి రఘునాథరెడ్డి మాట్లాడుతున్న దృశ్యం

నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుందని గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఎండి రఘునాథరెడ్డి సూచించారు. మంగళవారం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధి ప్రాణాంతకమైనప్పటికీ ముందస్తుగా చర్యలు తీసుకుంటే వ్యాధి నుండి బయటపడవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పరమేశ్వర్, ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, నరసింహులు, జోయల్, తదితరులు పాల్గొన్నారు.

# కంటి చూపు లేని హెడ్మాస్టర్ పై... ఫోక్సో చట్టం కేసు

- పిల్లలను వేధిస్తున్నాడని తల్లిదండ్రుల పిర్యాదు
- విచారణ చేపట్టిన గోరంట్ల మండల విద్యాశాఖ అధికారులు..
- గోరంట్ల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు
- మద్యం మత్తు లో 5 వ తరగతి విద్యార్థినిపై లైంగిక వేధింపులు అంటూ పిర్యాదు
- ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసిన సిఐ బోయ శేఖర్.



విచారణ జరుగుతున్న అధికారులు.

**గోరంట్ల ఫిబ్రవరి 04 ప్రభాత వార్త**

గోరంట్ల పట్టణంలోని రెండో వార్డు పరిధిలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు 5 వ తరగతికి చెందిన విద్యార్థులను వేధిస్తున్నాడని బాధిత విద్యార్థి తండ్రి ఆటో డ్రైవర్ హుస్సేన్ షాప్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గోరంట పోలీస్ స్టేషన్లో



పిల్లలతో మాట్లాడుతున్న సిఐ శేఖర్

సిఐ బోయ శేఖర్ ఫోక్సో చట్టం కింద హెడ్మాస్టర్ నాగేశ్వరావుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పట్టణంలోని రెండవ వార్డ్ లో గల మండల ప్రదర్శన మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో హెడ్మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న నాగేశ్వరావు పై చర్యలు తీసుకోవాలని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులను హోంవర్క్ పేరుతో వేధిస్తున్న హెడ్మాస్టర్ ను బదిలీ చేయాలని బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు మండల విద్యాశాఖ అధికారులు జాన్ రెడ్డప్ప, గోపాల్ లకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పిల్లలను వేధిస్తున్నారని తల్లిదండ్రులు మంగళవారం 100 కు కాల్ చేయడంతో సమాచారం స్థానిక పోలీస్ స్టేషన్ సైతం చేరుకుంది. దీంతో సిఐ బోయ శేఖర్, ఎస్సై శ్రీనివాసులు తన సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు మరియు విద్యాశాఖ అధికారులు జాయింట్ ఆపరేషన్లో భాగంగా ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులతో పాఠశాలలోని హెడ్మాస్టర్ కార్యాలయంలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు తెలియజేస్తూ పిల్లలపై హెడ్మాస్టర్ అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని పిల్లలు మాకు చెప్పారని దీంతో ఫిర్యాదు చేయాల్సి చేయాల్సి వచ్చిందని విచారణ అధికారులకు తెలిపారు. ప్రధానంగా అక్కడ పనిచేస్తున్న హెడ్మాస్టర్ 100 కంటి చూపులేని వికలాంగుడు. అయితే నేపథ్యంలో బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదు చేస్తూ ఆ హెడ్మాస్టర్ ను బదిలీ చేయాలని కోరారు.ఈ సందర్భంలో స్థానిక సి ఐ స్పందిస్తూ తల్లిదండ్రులు ఫిర్యాదు చేస్తే తప్పకుండా చేసు నమోదు చేస్తామని తెలిపారు. దీంతో బాధిత విద్యార్థి తండ్రి ఆటో డ్రైవర్ హుస్సేన్ సాబ్ ఫిర్యాదు మేరకు మంగళవారం రాత్రి కేసు నమోదు చేసినట్లు సి ఐ శేఖర్ తెలిపారు. మంగళవారం ఉదయం విధులకు హాజరైన హెడ్మాస్టర్ విచారణ సమయంలో ఎలాంటి సమాచారం లేకుండా ఆ హెడ్మాస్టర్ ఇతర ప్రాంతాలకు వెళ్లిపోవడం జరిగింది. సమయంలో ఆ హెడ్మాస్టర్ ఫోన్ చేస్తే అనారోగ్య రీత్యా పుట్టపర్తికి వచ్చానని ఇక్కడ నుంచి బయలుదేరి వస్తున్నానని ఆ శాఖ అధికారులకు తెలిపినట్లు తెలుస్తోంది. ఈ సంఘటనపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపడతామని మండల విద్యాశాఖ విద్యాశాఖ అధికారులు వారికి తెలియజేశారు.

# అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో పొరపాట్లకు తావుండరాదు

**- సమీక్ష సమావేశంలో ఐసీడీఎస్ సీడీపీఓ డా॥బి.ఎన్.శ్రీదేవి**



ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సమీక్ష నిర్వహిస్తున్న సీడీపీఓ డా॥బి.ఎన్.శ్రీదేవి

**ఉరవకొండ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగరాదని ఐసీడీఎస్ ఉరవకొండ సీడీపీఓ డా॥బి.ఎన్.శ్రీదేవి అన్నారు. పట్టణంలోని ప్రాజెక్టు కార్యాలయంలో సూపర్వైజర్లు, కార్యాలయ సిబ్బందితో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ డా॥బి.ఎన్.శ్రీదేవి అంగన్వాడీ కేంద్రాలకు మంజూరైన తాగునీరు, టాయిలెట్లు, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పనులపై ఆర్డబ్ల్యూఎస్ ఏఈతో మాట్లాడి పనులు వెంటనే పూర్తి చేయించాలని సూచించారు. పిల్లల బరువు, ఎత్తు, కొతలను జాగ్రత్తగా తీసి పోషణ ట్రాకర్ యాప్లో 5వ తేదీలోగా నమోదు చేయాలన్నారు. ప్రీ స్కూల్ కార్యక్రమాలు సిలబస్ ప్రకారం నిర్వహించి, 5న ఈసీసీఈ డేను ప్రతి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించాలన్నారు. అంగన్వాడీ ఇంప్రూమెంట్ డేలో 0 నుండి 3 సంవత్సరాల పిల్లల తల్లులకు వారి పిల్లల బరువు, ఎత్తులు చూపించి గ్రోత్ మానిటరింగ్ ప్రాముఖ్యత గురించి తెలియజేయాలన్నారు. బాల్య వివాహాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో శివమాలదారుడు మృతి

**రాయదుర్గం రూరల్ ఫిబ్రవరి04 ప్రభాత వార్త**

శివ మాలధారుణులు ముగ్గురు కలిసి మోటార్ సైకిల్ పై ఇంటికి వెళుతుండగా వెనుక నుంచి వస్తున్న ట్రాక్టర్ ఢీకొని ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు వివరాల్లోకి పోతే రాయదుర్గం పట్టణంలోని కోతి గుట్ట సమీపంలో ముందు వెళ్తున్న మోటార్ సైకిల్ ను వెనుక నుంచి ట్రాక్టర్ ఢీకొనడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు గుమ్మఘట్ట మండలం భూప సముద్రం గ్రామానికి చెందిన మంజునాథ మంజు చిత్రలింగలు కలిసి రాయదుర్గానికి మోటార్ సైకిల్ పై వచ్చారు. మంగళవారం సాయంత్రం మళ్లీ సొంత ఊరికి వెళుతుండగా మోటార్ ఇన్స్పెక్టర్ కార్యాలయం సమీపంలో వెనుక నుంచి ట్రాక్టర్ ఢీకొనడంతో ముగ్గురు గాయపడ్డారు .వీరిని రాయదుర్గం ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలో మంజునాథ మృతి చెందగా మంజూ చిత్రలింగలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రాయదుర్గం టౌన్ సిఐ జయ నాయక్ ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

